neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

మన కోసం మన వార్త

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 20 శనివారం జూన్ 2026 సంపుటి : 18 సంచిక :279 పేజీలు 12 వెల : 5/-

## ఏడు రకాలే సాగు చేయాలన్న ఆంక్షలు సరికాదు

- రైతులకు అండగా ప్రభుత్వం నిలబడాలి
- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



మహబూబ్‌నగర్,జూన్19నీలగిరి వార్త

ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఇప్పటికే సాగులో ముందుకు సాగలేక ఇబ్బందులు పడుతుంటే, ప్రభుత్వం కేవలం 7 సన్నరకాల పంటలనే సాగు చేయాలని ఆంక్షలు పెట్టడం సరికాదని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి హితవు పలికారు.

# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

- నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు
- తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత
- విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ
- సఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జూన్19నీలగిరి వార్త

దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు.



## మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

- స్కూల్ పిల్ల భద్రతపై యాజమాన్యాలదే బాధ్యత
- స్కూల్ యాజమాన్యాలతో భేటీఓ సిపి సజ్జన్నార్

హైదరాబాద్,జూన్19నీలగిరి వార్త

మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు.



# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

- మాఫియా నాయకుడిగా రేవంత్ వ్యవహార శైలి
- కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పాలన సాగిస్తున్నారు
- మల్కాజిగిరి కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,జూన్19నీలగిరి వార్త:

రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పి, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని ఒక మాఫియాతో పోల్చారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులవుతున్నా ఇచ్చిన గ్యారంటీల ఊసే లేదు. దీనిపై ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే అడ్డమైన తిట్లు తిడుతున్నారు. వంద రోజుల్లో పిల్లలు పుడతారా అంటూ వింత మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను తిట్టుకుంటూ తిరిగితే చాలు, పాలన చేయనక్కర్లేదు అనే చందాన సీఎం వ్యవహార శైలి ఉందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన పనులకు రిబ్బన్లు కట్ చేయడానికి సీఎం తన జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ...మిగతా 2 లో...

# సింగరేణి సమస్యలు పరిష్కరించాలి


- నాణ్యమైన యంత్రాలను సమకూర్చాలి
- బాయిబాట కార్యక్రమానికి శ్రీధర్ బాబు ఆటంకాలు
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు



## మెకెదాటు డ్యామ్ నిర్మాణం కుదరదు

- కావేరి డెల్టా రైతులకు తీరని నష్టం
- కర్నాటక తీరుకు నిరసనగా తమిళ అసెంబ్లీలో తీర్మానం

చెన్నై,జూన్19నీలగిరి వార్త



కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణానికి చేస్తున్న ప్రయత్నాలను తమిళనాడు ప్రభుత్వం వ్యతిరేకించింది. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. డ్యామ్ నిర్మాణంతో కావేరి డెల్టా రైతులకు తీవ్రనష్టం కలుగుతుందని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. గత నెలలో తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన సందర్భంగా మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణాన్ని అడ్డుకోవాలని వినతి పత్రం సమర్పించారు. కావేరి నిర్వాహక మండలిలో సభ్యులుగా ఉన్న రాష్ట్రాల ఆమోదం లేకుండా మేకెదాటు ప్రాజెక్టును చేపట్టడానికి వీలులేదని, ఈ విషయమై కేంద్ర జలశక్తి శాఖకు, కేంద్ర నీటి వనరులకు శాఖకు ఆదేశాలివ్వాలని మోదీని కోరారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య వివాదానికి దారి తీసిన మేకెదాటు ప్రాజెక్ట్‌పై తమిళనాడు అసెంబ్లీలో కీలక తీర్మానం జరిగింది. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కర్ణాటక ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్ట్ కావేరి నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్ తుది అవార్డుతో పాటు.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పర్యావరణ, సాంకేతిక అనుమతులు సహా ప్రాజెక్టుకు సంబంధించిన ఎలాంటి అనుమతులూ ఇవ్వొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి కాంగ్రెస్, వీసీకే, ఇతర పార్టీలు మద్దతు తెలిపాయి.

కేంద్రానిది అప్పుడూ, ఇప్పుడూ

## మొండివైఖరే

- కేసీఆర్ రైతులకు అండగా ధాన్యం కొనుగోళ్లు
- 12 వేల కోట్లు ధాన్యం కొనుగోళ్లకు కేటాయించారు
- మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి



# అట్టహాసంగా యంగ్ ఇండియా వెల్‌కమ్ కిట్ల పంపిణీ...

## కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?

- కాంగ్రెస్‌ది రైతు వ్యతిరేక విశ్వాస ఘాతక ప్రభుత్వం
- రాహుల్ జన్మదినం రోజే రైతు డిక్లరేషన్‌కు చెల్లుచీటీ
- రైతులపై విషం కక్కిన సిఎం రేవంత్ రెడ్డి
- రెండు బస్తాల యూరియాతో మిర్చి రైతులు ఏం కాను
- మీడియా సమావేశంలో ప్రభుత్వంపై హరీష్ విమర్శలు






హైదరాబాద్,జూన్19నీలగిరి వార్త

ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా వెల్కమ్ కిట్స్ పంపిణీ, డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడంతో పాటు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రూ. 50.73కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అందులో రూ. 36.65కోట్లతో వివిధ జిల్లాల్లో మినీ స్టేడియాల నిర్మాణం, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. రూ. 14.08 కోట్లతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియాల్లో బాలబాలికల క్రీడా శిక్షణకు వివిధ అకాడమీలను రేవంత్ ప్రారంభించారు. రూ. 10కోట్లతో రంగారెడ్డి జిల్లా కొందుర్గ్‌లో మినీ స్టేడియం నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.



- విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించిన గవర్నర్
- వివిధ ప్రాంతాల నుంచి 15 వేలమంది విద్యార్థుల హాజరు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనుల, ప్రారంభోత్సవాలు


# సంపాదకీయం

# సమగ్ర పంటల విధానమే మేలు !

దేశంలో పంటల విధానంపై సమగ్రత లోపించింది. రైతులు తమకు తోచిన పంటలు వేస్తున్నారు. ధరల కోసం దేబురిస్తున్నారు. ప్రభుత్వాలు వీలైనంత మేరకు కొంటున్నాయి. వీలుకాకపోతే చేతులెత్తేస్తున్నాయి. ముఖ్యంగా వరి, జొన్న, మక్కజొన్నలనే పండించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే దేశంలో ధాన్యం బాగా పోగయ్యింది. డిమాండ్ ఉన్న పంటలు వేయడం, సేంద్రియం వైపు మళ్లడంలో రైతులు ఇప్పటికీ వెనకడుగు వేస్తున్నారు. దీంతో సంప్రదాయ వరి పండిస్తూ చేతులు కాల్చుకుంటున్నారు. ఈ విధానం ముందుగా పోవాలి. ప్రభుత్వాలు కూడా రైతులను చైతన్యం చేయడం లేదా, ఫలానా పంటలు వేయండి అని చెప్పడం లేదు. తెలంగాణ రైతుల పరిస్థితి తీసుకుంటే ఇదే అర్థం అవుతోంది. సన్నాలు పండించిన వారికి గిట్టుబాటు ధరలు వస్తున్నాయి. మద్దతు ధరలను మించి కొంటున్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మార్కెట్ యార్డులో సన్న వడ్లకు డిమాండ్ పెరిగింది. వరుసగా రెండ్రోజుల నుంచి 3వేలకు పైగానే మద్దతు ధరలు దక్కుతున్నాయి. ప్రభుత్వం కూడా సన్నాలు పండించాలని, ఏడు రకాలను తాజాగా గుర్తించింది. కానీ మండలాల వారిగా రైతులతో మాట్లాడి వారిని ఒప్పించి, రైతుల పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాల్సి ఉంది. ఇవన్నీ ఒక ఎత్తయితే కేంద్రం కూడా ధాన్యం మొత్తాన్ని కొనడానికి ముందుకు రావడం లేదు. టార్గెట్లు విధించి, ఆమేరకు ధాన్యం సేకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకు చెబుతోంది. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఇలాగే జరిగింది. ఢిల్లీలో కూడా బిఆర్ఎస్ అధినేత, ఆనాటి సిఎం కెసిఆర్ ధర్నాకు దిగారు. అయినా నేటికీ మార్పు రాలేదు. అందువల్ల రాష్ట్రాలు తమకుతాముగా సమగ్ర పంటల విధానం అమలు చేయాలి. కేవలం ఉచిత విద్యుత్, రైతుభరోసా డబ్బులు వేస్తే సరిపోదు. ఏ పంటలు వేయాలో, వాటికి మార్కెటింగ్ ఎలా ఉంటుందో తెలియచేయాలి. ప్రభుత్వాల జోక్యం లేకుండానే రైతులు పంటలు అమ్ముకునే పరిస్థితిని తీసుకుని రావాలి. ఇక విషయానికి వస్తే ఖరీఫ్ ముంచుకొస్తున్న వేళ రబీ పంటల కొనుగోళ్లు ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో పంటల కొనుగోళ్లపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసింది. రైతులు పండించిన చివరి గింజ వరకు కొంటామంటూ చెబుతూ వచ్చిన మంత్రులు, ఇప్పుడు ఊహించని రీతిలో ప్రకటన చేశారు. ధాన్యం, మక్కజొన్న, జొన్న, కందులు, పెసర్లు.. ఇలా పంట ఏదైనా సరే ఇక రాష్ట్ర ప్రభుత్వం తరఫున పంటలు కొనుగోలు చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. కేంద్ర ప్రభుత్వం ఎంత కొనాలని చెబితే అంతే కొంటామని, అంతకుమించి గింజ కూడా ఎక్కువ కొనేది లేదని స్పష్టంచేసింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఇన్‌ఫార్మల్ క్యాబినెట్ సమావేశంలో పంటల కొనుగోళ్లపై సంచలన నిర్ణయం తీసుకున్నది. ధాన్యం, మక్కలు, జొన్నలు, కందులు, పెసర్లు ఇలా పంటల కొనుగోళ్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపైకి నెట్టేసింది. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఏ పంటనైనా సరే కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే కొనుగోలు చేస్తామని మంత్రి ఉత్తమ్ మీడియాకు చెప్పారు. పంటలకు మద్దతు ధరను కేంద్రమే నిర్ణయిస్తుంది కాబట్టి.. పంటల కొనుగోలు బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. మంత్రి వ్యాఖ్యల నేపథ్యంలో ఇకపై రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయబోదనేది సుస్పష్టం. కేంద్రం కొనుగోలు చేస్తామని చెప్పిన పంటలను, కేంద్రం ఇచ్చిన కోటా మేరకే ఇక్కడ కేంద్రం ఇచ్చిన డబ్బులతో రైతుల నుంచి సేకరించి కేంద్రానికి అందిస్తుంది. అంతేగానీ ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కోటాకు మించి పంటలు ఉత్పత్తి అయితే ఆ పంటలను రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులతో కొనుగోలు చేయబోదు. పంటల కొనుగోళ్లలో కేంద్రం కోటా పూర్తికాగానే ఆ కేంద్రాలను మూసివేస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంతో పాటు ఇతర పంటలు ఉన్నా ఇక నుంచి ప్రభుత్వం పట్టించుకోదు. మొత్తంగా ఇదే విషయం అర్థం అవుతోంది. ఇలాంటి సమయంలో ఏం చేయాలన్నది కూడా ప్రభుత్వం ప్రకటించాలి. ఎంతమేరకు వరి వేయాలో, అదికూడా ఏ రకం వేయాలో రైతులకు చెప్పాలి. ఏయే జిల్లాల్లో వరి వేయాలో, వేయకూడదో కూడా నిర్ణయించాలి. నిజానికి ధాన్యం సేకరణ బాధ్యత కేంద్రానిదే. కేంద్రం ఆదేశాల మేరకే రాష్ట్రాలు ధాన్యం సేకరణ చేసి, ఎఫ్‌సిఐకి అప్పగిస్తుంది. ఈ క్రమంలో ాష్ట్రంలోని వివిధ పంటలను కేంద్ర ప్రభుత్వం కొంత మేరకే కొనుగోలు చేస్తుంది. ఉత్పత్తి అయిన ధాన్యంలో మూడో వంతు మాత్రమే కొంటుంది. ఇక పెసర్లు, కందులు, జొన్నలు, సన్‌ఫ్లవర్, సోయాబీన్ వంటి పంటలను మొత్తం ఉత్పత్తిలో 25శాతం మాత్రమే కొనుగోలు చేస్తుంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వానికి అవసరముండి, పంట ఎక్కువగా ఉంటే మరో 5-10శాతం వరకు కొనుగోలుకొనుగోలు చేయదు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తన కోటా కింద కొనుగోలు చేయగా మిగిలిన పంటలను కొనుగోలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. కేంద్రం తన కోటా మేరకు కొనుగోలు చేసిన తర్వాత మిగిలిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు నిరాకరిస్తే రైతులు ఏం కావాలన్నది ఆలోచన చేయాలి. అందువల్ల పంటల విధానం అమల్లోకి రావాలి. ఏయే పంటలు వేయాలో, ఎంత విస్తీర్ణంలో వేయాలో ప్రభుత్వం నిర్ణయించాలి. అందుకు తగ్గట్లుగా ఎరువుల,విత్తనాలు సరఫరాచేసి, ఆయా పంటలనే ప్రోత్సహించడం ద్వారా సంక్షోభాన్ని అధిగమించవచ్చు.

# నేడు ప్రపంచ శరణార్థుల దినోత్సవం

ప్రపంచ శరణార్థుల దినోత్సవం ప్రతి ఏట జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ప్రపంచంలోని శరణార్థుల గురించి అవగాహన కలిపించడంకోసం ఈ దినోత్సవంను జరుపుతున్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత శరణార్థుల అంశం ప్రధాన సమస్యగా మారడంతో శరణార్థుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి 1950, డిసెంబర్ 14న ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థని ఏర్పాటు చేసింది. ప్రపంచంలో అనేక దేశాల్లో నిరంతరం జరుగుతున్న యుద్ధాలు, అంతర్గత పోరాటాల ఫలితంగా అనేకమంది ప్రజలు నిర్వాసితులై శరణార్థులుగా మారుతూనే ఉన్నారు. ఈ పరిణామాల కారణంగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 2000, డిసెంబరు 4న సమావేశమై ప్రతి సంవత్సరం జూన్ 20న "అంతర్జాతీయ శరణార్థుల దినోత్సవం" జరపాలన్న 55/76 తీర్మానాన్ని ఆమోదించింది. 2001లో తొలిసారి జరిగిన అంతర్జాతీయ శరణార్థుల దినోత్సవాన్ని 1951లో జరిగిన శరణార్థుల సదస్సు 50వ వార్షికోత్సవంగా గుర్తించారు. శరణార్థులందరినీ గౌరవించడం, వారి గురించి అవగాహన పెంచడం, వారికి మద్దతు తెలపడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. ఇతర అంతర్జాతీయ దినోత్సవాల మాదిరిగా ప్రపంచ శరణార్థుల దినోత్సవం సందర్భంగా ఉత్సవాలు జరుపుకునే రోజు కాదని, శరణార్థులు ఎదుర్కొంటున్న కష్టాలు, అమానవీయ పరిస్థితులు, వాటి వెనుక ఉన్న కారణాలు, వీటన్నిటిని గురించి ప్రపంచ మానవ సమాజానికి తెలియజేసి అవగాహన కల్పించేందుకు ఈ సందర్భాన్ని వినియోగించుకోవాలన్న ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి, ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థ ('యునైటెట్ నేషన్స్ హైకమిషనర్ ఫర్ రెఫ్యూజీస్ – యుఎన్‌హెచ్‌సిఆర్) పిలుపుమేరకు ప్రతి సంవత్సరం జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక పౌర సంఘాలు ప్రపంచ శరణార్థుల దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. యుద్ధం, హింస కారణంగా వారివారి స్వస్థలం నుండి పారిపోయి వచ్చిన వారిని ఆదరించి వారికి బతుకుదెరువు చూపెట్టాలని ప్రజలకు తెలుపుతున్నారు. స్థానికంగా జరుగుతున్న ప్రపంచ శరణార్థుల దినోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం, ప్రపంచ శరణార్థుల దినోత్సవ వీడియోలను చూడటం వాటికి ఇతరులకు పంపించడం, సోషల్ మీడియాలో శరణార్థులపై అవగాహన పెంచడం కార్యక్రమాలు జరుగుతాయి.




## మంచినీటి కుళాయిలు వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-నిర్లక్ష్యం చేసిన వారికి జరిమానా విధిస్తాం

-ప్రజలు సహకరించి ఆరోగ్యకరమైన పట్టణ నిర్మాణానికి తోడ్పడాలి

-మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్

**మంథని ప్రతినిధి,నీలగిరి వార్త జూన్ 19:**





మంథని మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటి వద్ద ఉన్న మంచినీటి కుళాయిలు, సంపులు వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్ పిలుపునిచ్చారు. లేనిచో నీరు కలుషితమై, ఇతర కుళాయిదారులకు కూడా మురుగునీరు చేరే అవకాశం ఉందని దీనివల్ల మలేరియా, డెంగ్యూ, కలరా వంటి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా, ప్రజలందరూ తమ మంచినీటి కుళాయిల సంపులు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నిర్లక్ష్యం చేసిన వారిపై మున్సిపల్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకొని జరిమానా విధించబడునని తెలిపారు. మీ వార్డులలో స్ట్రీట్ లైట్లు, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం తదితర మున్సిపల్ సేవలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కొరకు సంబంధిత వార్డు బిల్ కలెక్టర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. నూతన మంచినీటి కుళాయిల ఏర్పాటుకు ముందుగా మున్సిపాలిటీ అనుమతి తప్పనిసరిగా పొందిన అనంతరం మాత్రమే కుళాయి పనులు ప్రారంభించవలెనన్నారు. అనుమతి లేకుండా పనులు చేపట్టిన యెడల మున్సిపల్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకొని జరిమానా విధిస్తామన్నారు. ప్రజలందరూ సహకరించి పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన మంథని పట్టణ నిర్మాణానికి తోడ్పడగలరని పిలుపునిచ్చారు.

## బీఎల్ఏ సమావేశం విజయవంతం చేయండి

-మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని ప్రతినిధి, నీలగిరి వార్త జూన్ 19:**

ఈ నెల 24న తలపెట్టిన బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని రాజగృహలో భీఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్ ఐ ఆర్, పార్టీ సభ్యత్వ నమోదు పై 24న మంథని పట్టణంలోని ఎస్ఎల్‌బీ గార్డెన్ లో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఈ సమావేశానికి పెద్ద ఎత్తున పార్టీశ్రేణులు, అభిమానులు హాజరై విజయవంతంగా చేయాలని ఆయన కోరారు.



## నర్సింగ్ సూపర్డెంట్ గ్రేడ్ 1 జొన్నలగడ్డ నవనీత ముందస్తు ఉద్యోగ విరమణ జన్మదిన వేడుకలు

జొన్నలగడ్డ నవనీత సేవలను కొనియాడిన ఉద్యోగులు బంధువులు

**దేవరకొండ నీలగిరి వార్త**

నకిరేకల్ ఏరియా ఆసుపత్రిలో ఉద్యోగ విధులు నిర్వహిస్తూ ఈనెల 30న ఉద్యోగ విరమణ చేయనున్న జొన్నగడ్డ నవనీత( నర్సింగ్ సూపర్డెంట్ గ్రేడ్ వన్) శుక్రవారం జన్మదిన పురస్కరించుకొని అటు ఉద్యోగ విరమణ ముందస్తు కార్యక్రమాన్ని ఆసుపత్రి డాక్టర్లు నర్సింగ్ ఫార్మసీ, ల్యాబ్, ఎక్సరే, సహ ఉద్యోగులంతా హాజరై నకిరేకల్ పట్టణంలో జరిపిన ముందస్తు ఉద్యోగ విరమణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ సీనియర్ మెంబర్ ఎంజెఎఫ్ లయన్ గాజుల రాజేష్ , జెడ్ సి వనం శ్రీనివాసులు ,జొన్నగడ్డల నవనీత రవి దంపతులను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ 39 సంవత్సరాలుగా వైద్య విధాన పరిషత్ లో నర్సింగ్ విభాగంలో అంచలంచలుగా పదోన్నతులు పొందుతూ నర్సింగ్ సూపర్డెంట్ గ్రేడ్ వన్ గా వన్నె తెచ్చి ఉద్యోగ విరమణ పొందుతుండడం పట్ల శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎందరో పేదలకు నర్సింగ్ సేవలను అందించారని తెలిపారు .ఈ కార్యక్రమంలో భక్తుల అమర్ కరుణ శ్రీ, రాంబాబు ప్రేమవాణి , దేవరకొండ ఎం బి చర్చి పాస్టర్ రెవరెండ్ కే .వేణు, ఎంపీ చర్చి చైర్మన్ ఎస్ డి జాన్, నర్సింగ్ సూపర్డెంట్ గ్రేట్ టు ఉమామహేశ్వరి ,మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ప్రసన్న, శోభ, నక్క వెంకటేశ్వర్లు సత్తమ్మ ,పగిడిమర్రి శ్రీనివాసులు అలివేలుమంగా, విమల, నర్సింగ్ ఆఫీసర్ కుమారి ,ఎన్ .శ్రీధర్ ,డాక్టర్ పూర్ణచందర్,డాక్టర్ అమర్, అమృతం,




## దేవరకొండలో ఎస్ఆర్ఐ 2026' హెల్ప్ డెస్క్ ప్రారంభం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఓటర్లకు మెరుగైన సేవలందించే లక్ష్యంతో, 2026 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక హెల్ప్ డెస్క్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. దేవరకొండలోని సహాయక ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం తహసీల్దార్ కార్యాలయంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.?ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మార్వో (తహసీల్దార్) సంజీవ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటు నమోదు, మరియు ఓటరు కార్డుకు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం ఈ హెల్ప్ డెస్క్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.?ఈ కార్యక్రమంలో దేవరకొండ నాయబ్ తహసీల్దార్ అయ్యూబ్ ఖాన్, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ ప్రశాంత్, మరియు సంబంధిత కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## డిండి మండలంలో వన మహోత్సవం

పాల్గొని మొక్కలు నాటిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

డిండి మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన "వన మహోత్సవం" కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు విస్తృతంగా మొక్కలు ఎటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. చెట్లు మనకు ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం హరిత తెలంగాణ లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరిన ఎమ్మెల్యే, గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు మరియు ప్రజా ప్రదేశాల్లో మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా డిండి సర్కిల్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో పోలీస్ శాఖ కూడా తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తోందని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మంచి అవగాహన కల్పిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిండి సర్కిల్ పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## బాలరాజుపల్లి ,వెంకటంపల్లి గ్రామాల అంబేద్కర్ వద్ద రెండు గ్రామాల సర్పంచుల అధ్యక్షతన రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని బాలరాజుపల్లి వెంకటంపల్లి గ్రామంలో రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ యొక్క 56వ జన్మదిన వేడుకల ను బాలరాజుపల్లి ,వెంకటంపల్లి గ్రామాల అంబేద్కర్ కూడలి వద్ద రెండు గ్రామాల సర్పంచుల అధ్యక్షతన ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వెంకటం పల్లి గ్రామ సర్పంచ్ ఆవునూరి లక్ష్మి– చిన్న నరసయ్య, బాలరాజు పల్లి గ్రామ సర్పంచ్ నేదురి ప్రేమలత –నరసయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ బండ శ్రీనివాస్ యాదవ్, ఉపసర్పంచ్ వేల్చాల మల్లేశం ,వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల నరసయ్య, పరశురాములు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏష తిమ్మన్న, కొమ్మోజు గోపాల్, బండ దేవరాజ్, బండ లచ్చిరెడ్డి ,మురళి, మొగిలి మారుతి ,మధు , అభిషేక్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## రాజన్న సిరిసిల్ల జిల్లా చేనేత, 4 7 పవర్ లూమ్ సొసైటీల ఎన్నికలు


**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లాలో 7 చేనేత, 4 పవర్ లూమ్ సొసైటీల ఎన్నికలు
మొత్తం 11 సొసైటీ పాలక వర్గాల ఎన్నికలు ఏకగ్రీవం. సొసైటీ ల నూతన అధ్యక్షులు వీరే 1) మహేశ్వర.=మూసం రాజయ్య 2) సరస్వతి .గొల్లపెల్లి గౌతమీ ం/శీ రామనుజం పవర్లూం 3 మామిడిపల్లి ෆ గొప్పుల శ్రీనివాస్ ముత్తయ్య4) హన్మజిపేట? పాలేరు లక్ష్మీ నారాయణ ం/. మల్లయ్య05) వేములవాడ నాగుల సత్యనాయణ లింబయ్య
06) జగదాంబ ෆ అడెపు సూర్చ, ం,/. అంజనేయలు07) సిరిసిల్ల? అడెపు భాస్కర్
08) పవర్లూం ... దామోదర్ 12) భద్రావతి ...గాలీపెల్లి సురేష్ కుమార్
10) శ్రీ లక్ష్మి...చేరాల శ్రీనివాస్11) భాగ్యలక్ష్మి. ...చేరాల సువర్ణ

## భౌతిక కాయానికి నివాళులర్పించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ వేములవాడ పట్టణంలోని శాత్రజుపల్లిలో అనారోగ్యంతో మరణించిన “అక్కెనపల్లి మైసవ్వ “ భౌతిక కాయానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గుడిసె పురుషోత్తం ,గుడిసె కొమురయ్య ,కొట్టాల జనార్దన్ రెడ్డి ,సుద్దాల బాలయ్య గౌడ్ ,గుడిసె దాసు,గుడిసె అనిల్ ,చందనం వెంకటేశం మనోజ్ ,తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**హుజురాబాద్ రూరల్, జూన్ 19లగిరి వార్త**


కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత నవ యువకుడు రాహుల్ గాంధీ గారి 56వ జన్మదిన శు భాకాంక్షలు శాలపల్లి ఇంద్రనగర్ గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడమే మైనదిఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్ గారు .కేక్ కట్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేయుచున్నది .స్వాతంత్ర ఉద్యమ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు యోగ్యమైన పథకాలు ప్రవేశపెట్టి భారత్ ను ముందు అంజలి పెట్టినారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి దిశలో దూసుకుపోతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు పక్షపాతి ప్రభుత్వం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్ గౌడ్ గారికి గ్రామ శాఖ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జడల అశోక్ మాజీ ఎంపిటిసి గద్దల లలిత జయరాజు మాజీ ఉపసర్పంచ్ విద్యాసాగరరెడ్డి మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు లావణ్య కన్నెబోయిన మహేందర్ అరకుటు విష్ణు సతీష్ తిరుపతి కంది నరసింహారెడ్డి కాల్వ సాంబశివరెడ్డి రైతు నారాయణ ఇనుముల రవీందర్ రాజు ధనలక్ష్మి సరిత .రాణి.స్వరూప ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పెద్దమ్మ బోనాల పండుగ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి
పట్టణ బీజేపీ కౌన్సిలర్లు నాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాల పండుగ మహోత్సవం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని మహాలక్ష్మీ వీధిలో వెలిసిన పెద్దమ్మ – దుర్గమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... పట్టణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో వేములవాడ ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ముఖ్యంగా ముదిరాజ్ బంధువులందరికీ ఈ పండుగ సుఖసంతోషాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక కౌన్సిలర్ వాసాల లావణ్య – శ్రీనివాస్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బైరి సతీష్, మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, కందుల క్రాంతి, మాజీ ఎంపీటీసీ ఐలవేని రాజేందర్, ముదిరాజ్ సంఘం నాయకులు మల్లికార్జున్, గొట్టం శంకర్, శ్రీనివాస్, మధు, పిల్లి సిద్ధార్థ, కూన బాబు, చెన్నవేని శ్రీనివాస్, గొట్టం దేవయ్య, దేవేందర్, రేగుల శ్రీధర్, మామిండ్ల మహేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.







## ఓటరు జాబితా సవరణ ‘సర్’ ప్రక్రియను విజయవంతం చేయాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### వేములవాడ ఆర్డీఓ .కెఎస్బి కుమారిలి అఖిలపక్ష పార్టీల నేతలతో సమావేశం ఏర్పాటు

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, విలువైన వజ్రాయుధం లాంటిదని వేములవాడ ఆర్డీఓ కె.ఎస్.బి. కుమారి అన్నారు. బుధవారం వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష నేతల సమావేశంలో ఆమె మాట్లాడారు. జూన్ 25 నుండి జులై 24 వరకు చేపట్టనున్న ఇంటింటి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (‘సర్’) ప్రక్రియను సంపూర్ణంగా, పారదర్శకంగా విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియ పటిష్ఠత కోసం రాజకీయ పార్టీలు చురుగ్గా భాగస్వాములు కావాలని కోరారు.వేములవాడ నియోజకవర్గంలోని 262 పోలింగ్ బూతుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పరంగా ఉండే బి.ఎల్.ఓ లు, రాజకీయ పార్టీల తరఫున ఉండే బి.ఎల్.ఎ లు సమన్వయంతో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆర్డీఓ సూచించారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు లభించేలా చూడటమే కాకుండా, ఓటర్ల జాబితాలో నుంచి అర్హులైన వారి పేర్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అదే సమయంలో అనర్హుల పేర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నేతలు పొలాస నరేందర్, మైలారం రాము, పిన్నింటి హన్మాండ్లు, చింతలకోటి రామస్వామి గౌడ్‌లతో పాటు డిప్యూటీ తహసీల్దార్ సురేష్, సీనియర్ అసిస్టెంట్లు అబ్దుల్ రహీం, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

**పెద్దపల్లి ప్రతినిధి, నీలగిరి వార్త**

రాష్ట్ర ప్రభుత్వం, పెద్దపల్లి ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం రోజున నిర్వహించే అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఆయుష్ శాఖ అధికారులతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు పోస్టర్ ఆవిష్కరించా రు. అనంతరం ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించా రు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజున ఉదయం 6:00 గంటలకు పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి జిల్లా, నియోజకవర్గ ప్రజలు పాల్గొని యోగ దినోత్సవ కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు డాక్టర్ కేశవ రెడ్డి, అరుణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధారి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ గాంధారి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, నేరాల నియంత్రణ చర్యలు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పోలీసింగ్ విధానాలను ఎప్పటికప్పుడు నవీకరించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నైపుణ్యాలను పెంపొందించుకుని నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, శాస్త్రీయ ఆధారాలతో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆస్తి నేరాలు, దొంగతనాలు, ఇతర నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, రాత్రి గస్తీని మరింత ముమ్మరం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకు ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, సున్నిత ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్‌ను నిరంతరం కొనసాగించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నేరాల నివారణకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, గ్రామ పోలీస్ అధికారి వ్యవస్థను మరింత బలోపేతం చేసి సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆదేశించారు.ప్రస్తుత వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలు, పొంగిపొర్లే వాగులు, వంకలు ప్రమాదకర ప్రాంతాల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని తెలిపారు.

పేకాట, ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని, నిర్వాహకులు మరియు పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓర్పుతో విని చట్టబద్ధంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పోలీసు సిబ్బందికి సూచించారు.గాంధారి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ వెంట సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. సంతోష్ కుమార్ ఉన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ వేడుకలు

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని డిండి మండలంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశానుసారం,యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి సూచన మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మీ ఆధ్వర్యంలో ప్రతాప్ నగర్ గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాల లో ప్రియతమ నాయకులు దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న నియంత ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తున్న పోరాట యోధుడు జననాయకుడు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు లోక్ సభ ప్రతిపక్ష నేత యంగ్ డైనమిక్ లీడర్ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. యువజన కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో డిండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దేల శ్రీనివాస్, గోనబోయినపల్లి గ్రామ సర్పంచ్ బాలనారాయణ, వార్డు సభ్యులు మాగాణి భాస్కర్, విభూది రాములు,కేతవత్ లాలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిచ్చులు,లాలు , నారయ్య, వేముల బాలకృష్ణ సోషల్ మీడియా కో - ఆర్డినేటర్ గణేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి:

## ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన సంఘం నాయకులు

**దేవరకొండ నీలగిరి వార్త**

తమ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ, శుక్రవారం దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో స్వర్ణకార సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు.?ఈ సందర్భంగా దేవరకొండ స్వర్ణకార సంఘం అధ్యక్షులు సిరిగద్దే విఠలాచారి మాట్లాడుతూ.. నేడు కార్పొరేట్ సంస్థల ఆకర్షణీయమైన ప్రకటనలు, పోటీ కారణంగా సంప్రదాయ వృత్తిదారుల పరిస్థితి దారుణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వాన్ని కోరిన ప్రధాన డిమాండ్లు:ప్రత్యేక కార్పొరేషన్: స్వర్ణకారుల ఆర్థికాభివృద్ధికి, వారి వృత్తిని కాపాడుకోవడానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి.పెన్షన్ సౌకర్యం: 50 ఏళ్లు పైబడిన స్వర్ణకారులకు గౌరవప్రదమైన పెన్షన్ సౌకర్యం కల్పించి, వారిని ఆర్థికంగా ఆదుకోవాలి.?ప్రభుత్వం తమ సమస్యలను సానుకూల దృక్పథంతో పరిశీలించి, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, ఇతర స్వర్ణకార వృత్తిదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సిరిగద్దే విఠలాచారి, కార్యదర్శి కాసుల వెంకటాచారి, కోశాధికారి కూరెళ్ళ కృష్ణ చారి, సంఘం ముఖ్య సలహాదారులు చేపూరి జగన్ చారి, మహేశ్వరం వేణుగోపాల చారి, చొల్లేటి భాస్కరాచారి,మహేశ్వరం బ్రహ్మచారి, తాండోజు నరసింహ చారి, కొండోజు శ్రీనివాస చారి , శ్రీరామోజు మోహన చారి , పెరికేటి శ్రీనివాసచారి , కొండోజు నాగభూషణ చారి, తదితరులు పాల్గొన్నారు.




# ఖుదాబక్ష్‌పల్లిలో ఘనంగా వన మహోత్సవం

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

## డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) వెంకటేశ్వర్లు

**మర్రిగూడ, నీలగిరి వార్త ప్రతినిధి, జూన్ 19 :**

పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం మర్రిగూడ మండలంలోని ఖుదాబక్ష్‌పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) వెంకటేశ్వర్లు ప్రారంభించి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. భావితరాలకు పచ్చని తెలంగాణను అందించాలంటే మొక్కల పెంపకాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు.అంతకుముందు గ్రామ సర్పంచ్ పందుల జయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో పాల్గొని పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.సి. మునయ్య, ఎంపీఓ బి. రవికుమార్, ఈసీ వివేక్ సాగర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# చనిపోయిన స్నేహితుని కుటుంబానికి స్నేహితుల చేయూత

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 19:**

గట్టుప్పల్ మండలం ధర్మాతండాకు చెందిన కరంటోత్ లింగనాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. లింగనాయక్ మరణ వార్త తెలుసుకున్న ఆయన సహచరులు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. 2012-13 విద్యా సంవత్సరంలో సిద్దార్థ హైస్కూల్‌లో కలిసి చదువుకున్న మిత్రులు తమ స్నేహ బంధాన్ని మరోసారి చాటుతూ మృతుడి కుటుంబానికి రూ. 21 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లింగనాయక్‌తో తమకు ఉన్న అనుబంధం ఎన్నటికీ మరువలేనిదని స్నేహితులు జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్నేహితుల మానవత్వానికి గ్రామస్థులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కంచుకట్ల రాకేష్, కమ్మం రాజశేఖర్, అందిర్క రవితేజ, చిలువేరు ప్రశాంత్, నల్లవెల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# నేడు దేవరకొండలో టిఆర్ఎస్ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ

## భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలి

## లకుమారపు మల్లయ్య

**దేవరకొండ నీలగిరి వార్త**




తెలంగాణ రక్షణ సేన పార్టీ (టిఆర్ఎస్) జండా ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఏర్పాటు చేయడం జరుగుతుందని దేవరకొండ నియోజకవర్గం తెలంగాణ రక్షణ సేన పార్టీ (టిఆర్ఎస్) అధ్యక్షుడు లకుమారపు మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి నాయకులు అశోక్ యాదవ్, రూప్ నాయక్ , జెండా పండగ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ శివ నాయక్ , ఎచ్చ శ్రీకాంత్ ,రజనీకాంత్ తో పాటు నాగార్జున సాగర్ నియోజకవర్గం నుండి బాలు, లింగం ,నిషా ,లో హాజరవుతున్నారని ఆయన తెలిపారు. జండా పండగ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా యువకులు మేధావులు మహిళలు అధిక సంఖ్యలో హాజరై జెండా పండుగను విజయవంతం చేయాలని తెలిపారు.నూతన రాజకీయ పార్టీ తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్టు పార్టీ ముఖ్య నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుగా పత్రం అందజేత

## రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చిన గోలి అమరేందర్ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

సమాజంలో సేవ భావం కలిగిన ప్రతి ఒక్కరు రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులుగా చేరవచ్చుని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండలో దేవరకొండ పట్టణానికి చెందిన లయన్స్ గాజుల రాజేష్, వనం శ్రీనివాసులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులుగా చేరాలని కోరుతూ దేవరకొండ పట్టణానికి చెందిన ముసిని అంజన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యుడుగా చేరడంతో ఆయనకు దరఖాస్తు ఫారాన్ని నింపి సభ్యులుగా చేర్చుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు శివ ప్రతాప్ శుక్ల ఆదేశాల మేరకు మెంబర్షిప్ డ్రైవ్ జిల్లా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమాన్ని నల్గొండ జిల్లా జాయింట్ కలెక్టర్ రెడ్ క్రాస్ వైస్ ప్రెసిడెంట్ జె .శ్రీనివాస్ చేతుల మీదుగా నల్గొండలో ప్రారంభించామని తెలిపారు. ఈ రెడ్ క్రాస్ సొసైటీలో 18 సంవత్సరాల నుండిన మహిళలు యువకులు, సీనియర్ సిటిజన్స్ ప్రభుత్వ ఉద్యోగులు సభ్యులుగా పొందవచ్చని తెలిపారు . దేవరకొండ లాంటి ప్రాంతంలో బ్లడ్ బ్యాంక్ ను ఏర్పాటు చేసుకోవడం ఎంతో అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గాజుల రాజేష్, వనం శ్రీనివాస్, ముశిని అంజన్ తదితరులు ఉన్నారు.



# డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గారిపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకులపల్లి నరేష్

**నాంపల్లి నీలగిరి వార్త జూన్ 19:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ,రేవంత్ రెడ్డి ఇటీవల డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ని ఉద్దేశించి చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించదగినవని
స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి నరేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులు రాజకీయ అంశాలు మరియు ప్రజా సమస్యలపై విమర్శలు చేసుకోవడం సహజమేనని, అయితే వ్యక్తుల శారీరక రూపాన్ని లేదా వ్యక్తిగత అంశాలను ప్రస్తావిస్తూ అవమానకరంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ స్వేరో నెట్‌వర్క్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో వేలాది మంది పేద,అణగారిన వర్గాల విద్యార్థులకు విద్య,వ్యక్తిత్వ వికాసం మరియు నాయకత్వ శిక్షణ అందించి సమాజ అభివృద్ధికి విశేష సేవలు అందించారని ఆకులపల్లి నరేష్ గుర్తు చేశారు.ఆయన సేవలను గుర్తించి గౌరవించాల్సిన సమయంలో వ్యక్తిగతంగా దురుద్దేశంతో కించపరిచే వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు.ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు స్వేరో నెట్‌వర్క్‌కు చెందిన విద్యార్థులు,యువత మరియు సామాజిక న్యాయాన్ని విశ్వసించే అనేక మంది మనోభావాలను దెబ్బతీశాయని ఆయన పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కి, స్వేరో కుటుంబానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆకులపల్లి నరేష్ డిమాండ్ చేశారు



# సైనిక్ స్కూల్లో సీటు సాధించిన ఎంపీపీ ఎస్ మైనంపల్లి విద్యార్థిని

## విద్యార్థినిని అభినందించి సన్మానించిన సర్పంచ్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని మైనంపల్లి ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన కొర్ర దివ్యశ్రీ జగద్గిరిగుట్ట సైనిక్ స్కూల్లో ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీటు సాధించింది. మైనంపల్లి సర్పంచ్ కొర్ర రామ్ సింగ్ శుక్రవారం పాఠశాలలో విద్యార్థినిని శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యుత్తమ ప్రమాణాలతో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట సైనిక పాఠశాలలో సీటు సాధించడం గొప్ప విషయం అని కొనియాడారు. ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించిన మరో ముగ్గురు విద్యార్థులు వివిధ గురుకులాలలో సీట్లు సాధించడం జరిగిందని తెలిపారు. తల్లిదండ్రులు సైతం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంజి భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయుడు జగదీష్, విద్యార్థిని తల్లిదండ్రులు కొర్ర కుమార్ పార్వతి , పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, అంగన్వాడీ టీచర్ కమలమ్మ మైనంపల్లి ఉప సర్పంచ్ పులిజాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నా . పాఠశాలలో ఒక్కరోజు నలుగురు విద్యార్థులు అడ్మిషన్మైనంపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో మైనంపల్లి సర్పంచ్ కొర్ర రామ్ సింగ్ గౌతమీల కుమార్తె గీతికను చేర్పించడంతో గ్రామాల్లోని తల్లిదండ్రులు నలుగురు చిన్నారులను శుక్రవారం పాఠశాలల్లో చేర్పించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి తెలిపారు.




# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## .ఈ నెల 20 న జరిగే బహిరంగ సభకు వేలాది గా తరలిరండి

## జూవీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పిలుపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈనెల 20,21,22 తేదీలలో మూడు రోజులపాటు మహబూబ్ నగర్ లో జరగనున్నాయని, శనివారం అనగా 20 వ తేదీన మధ్యాహ్నం మున్సిపల్ టౌన్ హాల్ నుండి భారీ ప్రదర్శన ఉంటుందని, ప్రదర్శన అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు ఎంబీసీ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.ఈ మహాసభలకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని గారు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సహా అగ్ర నాయకులంతా హాజరు కానున్నారని తెలిపారు. మహాసభలలో గత మూడు సంవత్సరాలలో వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలు చేసిన పోరాటాలు సమీక్షించి, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి దానిని ఒక పథకంగా మార్చి ప్రజలకు ఉపాధిని దూరం చేస్తున్న యూనియన్ గవర్నమెంట్ విధానాలను సమగ్రంగా చర్చించి,భవిష్యత్ కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల కాలంలో భూమిలేని పేదల కోసం చేసిన పోరాటాలను, పోరాట ప్రజల పట్ల ప్రభుత్వం అనుసరించి విధానాలను సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. మహాసభలకు జిల్లాలోని వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి కుమార్ ది పోలీసుల కుల దురహంకార హత్యే

**కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్**

**మాదిగ యువకుడు పేరుపోగు క్రాంతి కుమార్ మృతి పోలీసుల కుల దురహంకార హత్యేనని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్**

ఎమ్మిగనూరు జూన్19 నీలగిరి వార్త

ఎమ్మిగనూర్ మండల ప్రధాన కార్యదర్శి సోగనూరు సప్పోగు తిమ్మన్నమండల ఉపాధ్యక్షులు కలు గొట్ల మాల రాజా రమేష్లి, టౌన్ ప్రెసిడెంట్ సుమాలలి రాజుసహాయ కార్యదర్శి గుంటెప్ప గంగన్న లుడిమాండ్ చేశారు. ఈ విషయమై శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విజయవాడలోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన యువకుడు పేరుపోగు క్రాంతికుమార్ మృతి చెందడం అత్యంత విషాదకరమైన ఘటన అని, మూడు నెలలుగా పోలీసులు స్టేషన్ కు పిలిపించి వేధింపులకు గురి చేశారని కుటుంబ సభ్యులు చెబుతున్నారన్నారు. తన మరణానికి కృష్ణలంక సీఐ నాగరాజే కారణమని క్రాంతి కుమార్ సెల్ఫీ వీడియోలో పేర్కొన్నట్లు వస్తున్న సమాచారం దళితుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన ఒక యువకుడు నిరంతర పోలీసు వేధింపుల మధ్య ప్రాణాలు కోల్పోవడం సాధారణ ఘటనగా చూడలేమన్నారు. ఇది కేవలం ఒక మరణం కాదని కుల అహంకారం, అధికార దుర్వినియోగం, అణ గారిన వర్గాల పట్ల ఉన్న వివక్ష అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత వర్గాలపై హత్యలు, అత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు మితిమీరి పోయావని ఆవేదన చెందారు. అధికార పార్టీ అండతో పోలీసులు మాదిగ యువకుడు క్రాంతి కుమార్ ను వెంటాడి,




వేటాడి వేధించి ఆత్మహత్యకు కారణమయ్యారని క్రాంతి కుమార్ మరణం పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి నాయకులు, పోలీసులు భారత రాజ్యాంగం వదిలి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని భుజాన వేసుకున్నారని ఆరోపించారు. కృష్ణలంక పోలీసుల వేధింపులు భరించలేక తాను ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ క్రాంతి కుమార్ స్వయంగా వీడియో వాంగ్మూలం ఇవ్వడం పోలీసులు ఆకృత్యాలకు నిదర్శనమని కెవిపిఎస్ నాయకులు స్పష్టం చేశారు. దళితులపై దాడులు పరంపరంగా కొనసాగితే దళితుల ఆగ్రహం చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

# మున్సిపల్ రంగ ప్రైవేటీకరణను నిలిపివేయాలి:

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ రంగంలో అమలు చేస్తున్న ప్రైవేటీకరణ విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, మున్సిపల్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి క్రమబద్ధీకరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) కొవ్వూరు కమిటీ గౌరవ అధ్యక్షులు ఎం. సుందర్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కొవ్వూరులో మున్సిపల్ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ నిరసన ప్రదర్శన స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, కార్మిక శాఖ కార్యాలయాల వరకు సాగింది. అనంతరం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు, ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు, కార్మిక శాఖ కార్యాలయంలో ఏఎల్ఓకు యూనియన్ తరఫున వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎం. సుందర్ బాబు మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులను అంగట్లో సరుకుల్లా మార్చే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయమన్నారు. మున్సిపాలిటీలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల ప్రకారం శాశ్వత పనికి శాశ్వత ఉద్యోగం మరియు సమాన వేతనం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు. పారిశుధ్యం, తాగునీరు, లైటింగ్ వంటి కీలక విభాగాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం వల్ల ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడటమే కాకుండా, ప్రజా సంక్షేమం కంటే ప్రైవేటు సంస్థల లాభాలకే



ప్రాధాన్యత లభిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రైవేటీకరణ వైపు మొగ్గు చూపడం సరికాదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 22న నిర్వహించనున్న "చలో విజయవాడ" కార్యక్రమానికి కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే సమ్మె బాట పడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు భూపతి రవీంద్రరావు, పూజారి వాసు, కళ్యాణి రాజేష్, మీసాల శివశంకర్, జ్యోతి, కళ్యాణ్, పద్మ, వడ్డాది శ్యామ్, మాండ్రు సుధీర్, కారంకి దుర్గాప్రసాద్, వడ్డాది పాండురంగారావు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# క్రాంతి ఆత్మహత్య విషాదకరమైన ఘటన ఆత్మహత్యకు కారణమైన కృష్ణలంక సిఐ.నాగరాజును తక్షణమే సస్పెండ్ చేయాలి... ఏపీ ఎమ్మార్పీఎస్ కర్నూల్ జిల్లా నాయకులు గుండెపోగుల నేపాల్

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తక్షణమే క్రాంతి ఆత్మహత్య విషయం పై స్పందించాలి...**

మంత్రాలయం,జూన్ 19 నీలగిరి వార్త

ఏపీ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ మాదిగ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అనంతరం వారు మాట్లాడుతూ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ కుమారుడు అయిన క్రాంతినేను మాదిగగా పుట్టడమే నా తప్పా క్రాంతి ఆవేదనకు గురై క్రాంతి కృష్ణ లంక సీఐ. నాగరాజు గత మూడు నెలలుగా దాడి చేసి వేధింపులకు గురిచేసి వేధింపులను భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత విషాదకరమైన ఘటన పార్టీ కోసం కష్టపడిన నాయకుడి కుటుంబానికి నేడు మిగిలింది కన్నీరు, వేదనే ఒక యువకుడు నేను మాదిగగా పుట్టడమే నా తప్పా అని ప్రశ్నిస్తూ ప్రాణాలు కోల్పోవడం సమాజాన్ని కలచివేస్తోంది. ప్రజాస్వామ్యంలో ఒక పౌరుడు, ఒక మాదిగ యువకుడు న్యాయం కోసం పోరాడాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరం ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి, పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. క్రాంతి మరణానికి కారణమైన పరిస్థితులను వెలికితీసి కుటుంబానికి న్యాయం చేయాలి. పార్టీ గెలుపుకోసం కష్టపడ్డ మాదిగ నాయకుడి కొడుకు మృతి ఇదేనా అధికారానికి వచ్చిన తర్వాత ఇచ్చిన బహుమానం



# మంత్రాలయంలో అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే.

మంత్రాలయం, జూన్ 19 నీలగిరి వార్త

మంత్రాలయం మండల కేంద్రంలోఅంగన్వాడీ సెంటర్-2లో శుక్రవారం రోజున గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం లక్ష్మన్న మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో మాదిరిగానే మన ప్రభుత్వ అంగన్వాడీల్లోనూ పిల్లలను ప్రోత్సహిస్తున్నామని చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంచేందుకే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. పిల్లలకు ఉపాధ్యాయులు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో 30 చిన్నారులను ఎలిమెంటరీ స్కూల్ కు ప్రమోట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు స్వప్న, భీమేశ్వరి, శ్వేత, కళ్యాణి, ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కొవ్వూరు డివిజన్అంగన్వాడీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు, కొవ్వూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో 5 మంది అంగన్వాడీ వర్కర్లు, 63 మంది అంగన్వాడీ సహాయకారాలు పోస్టులకు శుక్రవారం ఇంటర్వ్యూ లు నిర్వహించారు. సెలక్షన్ కమిటీ సభ్యులు, కొవ్వూరు ఆర్డీవో కె. ఆనందరావు, ఐసీడీఎస్ పిడి టి. శ్రీదేవి, డిప్యూటీ డీఎంహెచ్ వో జె సంధ్య అభ్యర్థులకు ఇంటర్వ్యూ లు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని కొవ్వూరు, గోపాలపురం, పెరవలి ప్రాజెక్ట్ పరిధిలో 5 అంగన్వాడీ వర్కర్స్ పోస్టులకు 21 మంది అభ్యర్థులు, 63 మంది అంగన్వాడీ సహాయక పోస్టులకు 144 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూ లకు హాజరైనట్టు ఆర్డీవో ఆనందరావు తెలిపారు. ఐసీడీఎస్ సీడీపీవో లు కె. నాగలక్ష్మి, డి. మమ్మీ, ఎం ఆశారోహిణి పాల్గొన్నారు.




# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉభయగోదావరి జిల్లాల అధ్యక్షులు ఎండి రఫీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు . జరిగాయి ఈ సందర్భంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఎండి రఫీ కేక్ కట్ చేయగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాహుల్ గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రజల శ్రేయస్సు కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న నిరంతర పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ శాఖ పుల్లారావు, కొవ్వూరు టౌన్ అధ్యక్షులు బచ్చు బుజ్జి బాబు, చాగల్లు మండల అధ్యక్షులు మట్ట సుబ్బారావు, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు భాషా, సీనియర్ నాయకులు నారాయణ (చాగల్లు) తో పాటు కాపవరం గ్రామానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెరుగుతున్న చిన్న తరహా దొంగతనాలు ప్రజలుఅప్రమత్తంగా ఉండాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



తాళ్లపూడి మండలంలో ఇటీవల కాలంలో చిన్న తరహా దొంగతనాల ఘటనలు పెరుగుతుండటంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తాజాగా వేగేశ్వరపురం, గజ్జరం, రావురూపాడు గ్రామాల్లోని ఆలయాల్లో హుండీలను పగలగొట్టి దొంగతనాలకు పాల్పడిన ఘటనలు స్థానికంగా కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో నేరాల నివారణకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ మాట్లాడుతూ, దొంగతనాలను అరికట్టేందుకు పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, దీనికి ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆలయాల పరిమాణంతో సంబంధం లేకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని, వీలైనంత వరకు సీసీ కెమెరాల నిఘా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా బంగారం, వెండి వ్యాపార సంస్థలు, ఆర్థిక లావాదేవీలు జరిగే ప్రైవేట్ మరియు ప్రభుత్వ బ్యాంకుల వద్ద తగిన సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవడం వల్ల, నేరాలు జరిగినప్పుడు నిందితులను సులభంగా పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా, పరిసరాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే, వారి కదలికలపై నిఘా ఉంచాలని, ఏదైనా అనుమానం కలిగితే వెంటనే 112 నంబర్‌కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై ప్రజలకు పిలుపునిచ్చారు. పోలీసుల నిరంతర హెచ్చరికలు, దొంగల ఆగడాల నేపథ్యంలో ప్రజలు తమ ఆస్తుల భద్రత విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు

భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్

జూన్ 19 శనివారం)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో శనివారం రోజునకాంగ్రెస్ లోక్ సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారి 56 వ జన్మదిన వేడుకలు భీమదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకల సందర్భంగా యూత్ కాంగ్రెస్ మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలను ముల్కనూర్ అంబేద్కర్ కూడలి చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు రాహుల్ గాంధీ 56వ జన్మదిన పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పరస్పరంగా ఒక్కరికి ఒక్కరు స్వీట్స్ తినిపించుకొని ఆయా గ్రామాల ప్రజలకు స్వీట్స్ పంచుతూ ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా కూడలిలో రాహుల్ గాంధీ పుట్టినరోజు సంబరాలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్, హుస్నాబాద్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ పోగుల శ్రీకాంత్ , యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ చిత్తుకూరి అనిల్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ గుడి కందుల రాజు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బుర్ర ప్రశాంత్, హుస్నాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బొల్లంపల్లి కాంతారావు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి వల్లెపు మహేందర్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదరి



రాజేందర్ , గిరబోయిన అఖిల్ యాదవ్ ,చిట్కూరి నితిన్, రవితేజ, నిఖిల్, ఎలబాక సురేష్, కూన ప్రశాంత్, శేఖర్, షఫీ, కైసర్, అజయ్, పాల్గొన్నారు

# సాధారణ ప్రసవాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## ప్రభుత్వ వైద్యులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 19:**

ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సత్వర మెరుగైన సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. పాలేరు నియోజకవర్గంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, కాన్పుల అపరేషన్ థియేటర్, ప్రసుతి వార్డు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. ఔషధ నిల్వల గదిని పరిశీలించి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. తిరుమలాయపాలెం ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆ దిశగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో నూతనంగా 26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణాలకు ఉపయోగించే కాంక్రీట్, సిమెంట్, ఐరన్ ల నాణ్యత ను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డా. కృప ఉషశ్రీ, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# పోచం మైదాన్ సర్కిల్లో ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు.

## ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదిన వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని నేడు వరంగల్ నగరంలోని పోచమ్మ మైదానంలో ఘనంగా బర్త్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జూలూరి నైనేష్ గౌడ్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, పండ్లు పంపిణీ చేయడంతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ వేడుకల్లో బిజెపి నాయకులు కనుకుంట్ల రంజిత్, బైరి నాగరాజు, విప్ప సుధాకర్, రాజు, ప్రకాష్, జూలూరి రాజు తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# రంగసాయిపేటలో ఘనంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదిన వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరంలోని రంగసాయిపేటలో బీజేపీ నాయకులు బక్కి రంజిత్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు రంగసాయిపేట జంక్షన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిజెపి ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి కేక్ కట్ చేశారు అనంతరం పాఠశాలలకు స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీ రామోజు మోహనాచారి, దూదే పరమేష్, అరె కార్తీక్, ధారబోయిన అనిల్, తంగళ్లపెల్లి శివ, బోయిని రాజు, తిరుపతి రెడ్డి, ఇమ్మడిశెట్టి కిషన్,గాదె రాకేష్, గుండు రాజు, ఆవునూరి రంజిత్, మునుపటి రాజు, ఆకుతోట అజయ్, కేదాసి కిరణ్, మొగదుపురం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు.

## వరంగల్ పోలీస్ కమిషనర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆదివారం జరిగే నీట్ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషన్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో ఈ నెల 21వ తారీకు ఆదివారం జరిగే నీట్ పరీక్ష సంబంధించి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం నిషేధాజ్ఞలు అమలు చేయబడతాయని. ఈ ఉత్తర ప్రకారం పరీక్ష జరిగే 500 మీటర్ల పరిధిలో ప్రజలు గుంపులుగా గుమి కూడటం, సభలు సమావేశాలు ర్యాలీలు ధర్నాలు నిషేధించబడ్డాయని, అలాగే పరీక్షా జరిగే పరిసరాలలో పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని. ఈ ఉత్తర్వులు ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని. ఎవరైనా ఈ ఉత్తరం అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.




# డా. జి.ఎస్.కె. ధర్మరాజు నాయకత్వం లో ఆయుర్వేద సేవలు మరింత విస్తరించాలి.

## స్టేట్ ప్రెసిడెంట్ డీజీపీవొఏ, చైర్మన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఐఎన్టియుసి బత్తిని సుదర్శన్ గౌడ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రభుత్వ జిల్లా ఆయుర్వేద ఆసుపత్రి వరంగల్ నూతన మెడికల్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. జి.ఎస్.కె. ధర్మరాజు గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డా. ధర్మరాజు వైద్య రంగంలో విశేష అనుభవం, సేవా దృక్పథం మరియు సమర్థవంతమైన పరిపాలనా నైపుణ్యాలు కలిగిన అధికారి అని కొనియాడారు. వారి నాయకత్వంలో ప్రభుత్వ జిల్లా ఆయుర్వేద ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందడంతో పాటు, ప్రజలకు నాణ్యమైన ఆయుర్వేద వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తూ, వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో డా. ధర్మరాజు గారు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐ యన్ టీ యూ సి 3194, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ , జిల్లా యస్ సి సెల్ అధ్యక్షులు కల్లేపల్లి సురేష్, కామగాని యాదగిరి గౌడ్ , తాబేటి క్రాంతి కుమార్ గౌడ్ పాల్గొన్నారు. డా. జి.ఎస్.కె. ధర్మరాజు పదవీకాలం విజయవంతంగా సాగి, ఆయుర్వేద వైద్య రంగ అభివృద్ధికి విశేష కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.



# వరంగల్ జిల్లా లోని అక్రిడిటెడ్, వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు.

## 2026-27 విద్యా సంవత్సరానికి గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలో ఫీజు రాయితీ కల్పించాలని.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు, జిల్లా విద్యాశాఖ అధికారిరంగయ్య నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ల యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్ అందజేసిన వినతిపత్రం ను పరిశీలించిన అనంతరం జిల్లా విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు కందుల శ్రీధర్, ఉపాధ్యక్షులు కూర్ణ వెంకటె శ్వర్లు, మహాదేవుని జగదీష్, సహాయ కార్యదర్శులు బొమ్మ గాని సతీష్ కుమార్ బాదావత్ బాలాజీ, కమిటీ సభ్యులు ఎండి బాబర్, అక్రమ్, కందుల శ్రీనివాసులు పాల్గొన్నారు.



# తూర్పులో ఘనంగా ఏఐసీసీ మాజీ అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కొండా దంపతుల ఆదేశానుసారంకొండా దంపతుల నాయకత్వంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసి 2000 మందికి మహా అన్నదానాన్ని కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ విచ్చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్ మాట్లాడుతూ గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని అని కొనియాడారు రాహుల్ గాంధీ బావి భారత ప్రధాని కావాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ కోరుకున్నట్లు అన్నారు వరంగల్ తూర్పు నియోజకవర్గం లో కొండా దంపతుల నాయకత్వంలో రంగ శాయిపేట నుండి పోచం మైదాన్ వరకు శ్రీ రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టినట్లు అన్నారు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం గాంధీ కుటుంబం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో టి పి సి సి కార్యదర్శి మీసాల ప్రకాష్, కొత్తపెల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్, కురిమిళ్ళ సంపత్, క్యాతం రవీందర్, మాజీ కార్పొరేటర్లు కత్తెరశాల వేణుగోపాల్,జారతి రమేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, బసవరాజ్ కుమార్, సురేష్ జోషి,ముష్కమల్ల అరుణ, సుధాకర్ గుండు చందన పూర్ణచందర్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, పల్లం పద్మా రవి, వాస్కుల బాబు,భోగి సువర్ణ సురేష్, పోషాల పద్మ, కెడల పద్మ, కావేటి కవిత, బత్తిని వసుంధర, నాగపురి కల్పన, చింతాకుల అనిల్, కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జరతి శ్రీనివాస్, భద్రకాళి ట్రస్ట్ బోర్డు డైరెక్టర్స్ జారతి వెంకటేశ్వర్లు, తొగరు క్రాంతి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కొండా దంపతుల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదినాన్ని సందర్భంగా.

## ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశీబుగ్గ ప్రాంతంలో శంకర్ కంటి హాస్పిటల్ వారి సహకారంతో ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 2000 మంది పేద మధ్యతరగతి ప్రజలు ఈ కంటి వైద్య శిబిరంలో పాల్గొని తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు. నిపుణులైన వైద్యుల బృందం పాల్గొని రోగులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు మరియు తదుపరి చికిత్సపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి వినీత్ రావు మాట్లాడుతూ, "ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం మా ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యం. ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు. ముఖ్యంగా పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి ఉచిత కంటి శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాము. ఈరోజు నిర్వహించిన శిబిరంలో భారీగా ప్రజలు పాల్గొనడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధం నరేష్, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్,రత్నం సతీష్ షా, మల్లాడి తిరుపతిరెడ్డి, రాణా ప్రతాపరెడ్డి, త్రిలోక్ , స్థానిక నాయకులు, వైద్యులు, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# ఆర్ట్స్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈ నెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కళాశాల క్రీడా మైదానంలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి స్వయంగా యోగాసనాలు చేసి విద్యార్థులు, అధ్యాపకులకు స్ఫూర్తినిచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన జీవన విధానమని, ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు డాక్టర్ స్వామి, డాక్టర్ ప్రసాద్, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు నిర్వహించారు.






# బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదిన సందర్భంగా.

## అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన. బిజెపి జిల్లా నాయకులు కర్నే రవీందర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ తూర్పు బీజేపీ నాయకులు, అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదినం సందర్భంగా, జిల్లా నాయకులు కర్నె రవీందర్ ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో నిండి మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి, సమాజానికి నిరంతరం సేవలందించే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించడం జరిగింది. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రదీప్ రావు రాజకీయ రంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి, ప్రజల ప్రేమాభిమానాలను చూరగొంటూ విజయవంతమైన నాయకుడిగా మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రోసీడింగ్ కాపీలను అందించిన.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి.


**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు గౌరవ కడియం శ్రీహరి ప్రోసీడింగ్ కాపీలను అందించారు. ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారులకు శుక్రవారం స్టేషన్ ఘనాపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన మీటింగ్ లో ప్రోసీడింగ్ కాపీలను అందించారు. లబ్దిదారులు పోలేపల్లి రాజమ్మ, ఎండి షబానా, గొడుగు మౌనిక, గోనెల కోమలత, ముప్పారపు కవిత, గొట్టిముక్కుల మమత, లకు ఇందిరమ్మ ఇండ్ల ప్రోసీడింగ్ పాత్రలను అందించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి, నాయకులు వల్లపురెడ్డి రామ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. నారాయణగిరి గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రత్యేక కోటా కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి గ్రామస్థులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట రేణుక కుమారస్వామి, మాజీ సర్పంచ్ బుద్దె రమేష్,వార్డు మెంబర్ పోలేపల్లి రాజ్ కుమార్, వక్కల కరుణాకర్, తదితరులుపాల్గొన్నారు





# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్–2026) కార్యక్రమాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి టి–స్వాన్ ద్వారా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, ఎన్ వి గిరి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అమలుపై జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 25వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి తిరిగి సేకరిస్తారని తెలిపారు. ఓటరు జాబితా పరిశుద్ధత, ఖచ్చితత్వం కోసం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని సూచించారు.
జిల్లాలోని బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని,గుర్తింపు




పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తరచూ సమావేశాలు నిర్వహించి, వారి సూచనలు స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీన జుక్కల్ లో బి ఎల్ ఓ లకుశిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. బి ఎల్ ఓ లు తప్పని సరిగా ఐడి కార్డులు వేసుకోవాలని త్నారు. జూలై 24వ తేదీలోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేయడం, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం పూర్తిచేసి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వివరించారు. వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకే కుటుంబానీ చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు మీడియా, సోషల్ మీడియా, బ్యానర్లు, హోర్డింగ్ల ద్వారా ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**


కాంగ్రెస్ అధినేత, లోకసభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ 56 వ జన్మదినాన్ని పురస్కరించుకుని , 19 జూన్ 2026న ఉదయం 9:30 గంటలకు పోచమ్మ మైదాన్ జంక్షన్ నందు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఇట్టి కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్, టీ. పి. సీ. సీ. డెలిగేట్ సభ్యులు టైగర్ నల్గొండ రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,ఈరోజు కార్యక్రమం లో రాహుల్ గాంధీ జన్మదినం సందర్బంగా భారీ కేక్ ను బస్వరాజు సారయ్య, వారి కార్యకర్తలతో కట్ చేసి, పేదలకు, స్థానికులకు ఈ పర్వదినం సందర్బంగా కేక్, పండ్లు పంచి పెట్టారు, ఈరోజు కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్స్ గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష –శ్రీమాన్, సోషల్ మీడియా వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల కార్యవర్గ సభ్యులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, కార్యకర్తలు, సేవాదళ్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఇట్టి జన్మదిన వేడుకలను విజయవంతం చేశారని నల్గొండ రమేష్ తెలియజేసారు.




# జిల్లా ఎస్పీకి ఆలయ ఉద్యోగుల పై ఫిర్యాదు చేసిన బీజేపీ కౌన్సిలర్ ముత్యం, కౌన్సిలర్లు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో కులం పేరుతో దూషించి మానసికంగా వేధించారని ఆరోపణ గురువారం రాత్రి ఆలయ ఉద్యోగులు దుకాణంపై దాడి చేసి ఖాళీ చేయాలని ఒత్తిడి తెచ్చారని ముత్యం ఆవేదన ఆలయ ఈవో పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ కేసు నమోదు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని బీజేపీ కౌన్సిలర్ల హెచ్చరిక ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇచ్చుట బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ కౌన్సిలర్లు ముత్యం వంగల శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ మామిడి లక్కీ రాజం బీజేపీ నేతలు పాల్గొన్నారు.


తేది:19 - 06-202

శ్రీయుత గౌరవనీయులైన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్
రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి
అయ్యా !

నా మనవి ఏమనగా కొండ్లెపు ముత్యం తండ్రి లక్ష్మిరాజం వ॥45సం॥లు, కులం మోచి [illegible] నివాసం : వేములవాడ. నేను ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మోచి సంఘం అధ్యక్షునిగా పని చేస్తున్నాను. నేను భీమే[illegible] దేవాలయం ఎదురుగా ఇ.నెం. 9-8-90/బి గల షాపులో కొబ్బరికాయలు అమ్ముకుంటూ జీవిస్తున్నాను. [illegible] భాగంగా వేములవాడ పురపాలక సంఘం రోడ్డుపై కొబ్బరి కాయలు ఫొటోలు అమ్ముకునే సమయంలో గత [illegible] రోజుల నుండి శ్రీయుత కార్యనిర్వహణాధికారి శ్రీరారాజేశ్వరస్వామి దేవస్థానం వేములవాడ రమాదేవి గారి ఆ[illegible] మేరకు సుమారు 20మంది దేవాలయ సిబ్బంది నన్ను మానసికంగా వేధిస్తూ, నువ్వు ఇక్కడ నుండి దుకాణం తీసివే[illegible] దౌర్జన్యంగా నా షాపులోకి ఎఇఓ శ్రావణ్, నూగూరి నరేందర్, రాంకిషన్‌రావు, భగవంతరావు జయకుమారి, [illegible] రాజేందర్, భరత్, గంగిశెట్టి సాయి, సిబ్బంది చొరబడినారు. అంతేకాకుండా మోచి సంఘంనకు చెందిన వ్యక్తి[illegible] అయితే రోడ్డు మీద షాపు పెట్టుకుంటావా అంటూ నన్ను కులం పేరుతో దూషించినారు. చట్టం మోచి కము[illegible] చెందిన మీకు ఒకలా ఉంటుందా అంటూ నన్ను కులం పేరుతో దూషించినారు. ఆ సమయంలో మైలారం శ్రీ[illegible] వంగళ శ్రీనివాస్, బోనాల శివ, మామిండ్ల లక్ష్మిరాజం, రేగుల శ్రీకాంత్‌లు ఉన్నారు.

కావున నన్ను కులం పేరుతో దూషించి నన్ను మానసికంగా వేదించిన శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థా[illegible] రమాదేవి, ఎఇఓ శ్రావణ్, నూగూరి నరేందర్, రాంకిషన్‌రావు, భగవంతరావు జయకుమారి, గడ్డం రాజేందర్[illegible] గంగిశెట్టి సాయి, ఎస్‌పిఎఫ్ సిబ్బంది తదితరులపై చట్ట ప్రకారము చర్యలు తీసుకోవాలని తమరిని సవిన[illegible] కోరుతున్నాము.

ఇట్లు
K. Mutyam
(కొండ్లెపు ముత్యం తండ్రి లక్ష్మిరా
వ॥ 45సం॥లు,
కులం మోచి ఎస్సీ
వృత్తి : మోచి సంఘం అధ్యక్షు[illegible]
ని॥వేములవాడ పట్టణం
సెల్ నెం.:

# శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న.

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నడికూడ మండలం ధర్మారం గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ, యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరారు. దేశ యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న ఆయనకు భగవంతుడు మరింత శక్తి, విజయాలను ప్రసాదించాలని కోరారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No:

# కామారెడ్డి లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త.**

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులుకాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదినాన్నీ పురస్కరించుకుని కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీనియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, మహమ్మద్ అలీ షబ్బీర్ గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యాలయంలో కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ దేశ ప్రజలకు, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయక నాయకుడిగా సేవలందిస్తున్నారని కొనియాడారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు.అలాగే పట్టణంలోని పలువురు వృద్ధులకు అన్నదానం నిర్వహించి మానవతా సేవా కార్యక్రమాలు చేపట్టారు. సమాజంలోని బలహీన వర్గాల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనందంగా ఉందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి,పండ్ల రాజు, ఇప్ప శ్రీనివాస్, గోనె శ్రీనివాస్, గుడుగుల శీను, పుట్నాల శ్రీనివాస్, చాట్ల రాజేశ్వర్, కన్నయ్య, సాయిలు, రామ్మోహన్, గంగాధర్, అంజద్, జావీద్, వాజిద్, రాజు, ప్రతిభ రమేష్, అస్రార్, ఖుర్షీద్ , ప్రకాష్, రాజబాబు గౌడ్ , ప్రవీణ్ రెడ్డి,రాజా గౌడ్, సిరాజుద్దీన్, అన్వర్ అహ్మద్, లడ్డు, జమీల్, అజ్మత్, కిరణ్, భీమ్ రెడ్డి, కళ్లెం సత్యం, వెంకట్రావు, యాదవ రెడ్డి, సిద్ధిక్, హనుమాన్ల రామ్ కుమార్, ప్రవీణ్ , ప్రదీప్, రఫీ,ప్రవీణ్ , పాత దివ్య , హనుమాన్లు, అనిల్, టింకు భరత్, లక్క పతిని గంగాధర్ , సురేష్, ముబాషిర్, అలీ, సుమ, సుఫియాన్ , చిట్టిబాబు, నరేష్, భాస్కర్, అనిల్, మమ్మద్ కైఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మరింత బలోపేతం కావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.





# కోటగిరి అయ్యప్ప స్వామి ఆలయంలో ఉండి చోరీ విషయం కేసు విషయమై కోటగిరి పోలీస్ స్టేషన్లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.

### . బోధన్ ఎసిపి శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు

**కోటగిరి, జూన్ 19, నీరగిరి వార్తా ప్రతినిధి.**

కోటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీ సాయి అయ్యప్ప ఆలయంలోఈనెల 17వ తారీఖున రాత్రి జరిగిన హుండీ దొంగతనం కేసు స్థానికంగా చర్చనీయాంశంగా మారిన విషయం అందరికీ తెలిసిందే. అయ్యప్ప ఆలయంలో హుండీ దొంగతనం కేసులో కోటగిరి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రెండు రోజుల్లోనే దొంగలను పట్టుకున్నట్లు బోధన్ ఎసిపి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కోటగిరి పోలీస్ స్టేషన్ లో ప్రెస్ మీట్ నిర్వహించిన ఎసిపి శ్రీనివాస్ దొంగతనం జరిగిన తీరును, దొంగను పట్టుకున్న వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ. అయ్యప్ప ఆలయంలో జరిగిన దొంగతనంలో అనుమానితులను గుర్తించి సిసి ఫుటేజ్ ఆధారంగా పోలీసులతో రెండు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టినట్లు చెప్పారు. శుక్రవారం కోటగిరి మండల కేంద్రంలో ఎస్సై శ్రీనివాస్,, హెడ్ కానిస్టేబుల్ బస్వంత్ రావు, కానిస్టేబుల్ యాదగిరిలు, కొల్లూరు రమేష్ ఇంటి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించారు. అతని విచారించే క్రమంలో పారిపోతుండగా పట్టుకుని అయ్యప్ప ఆలయంలో సిసి ఫుటేజ్ లో రికార్డు అయిన వ్యక్తిగా గుర్తించి అతడిని ఆధీనంలోకి తీసుకుని స్టేషన్ కు తీసుకొచ్చి విచారించగా అయ్యప్ప ఆలయంలో దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తుల్లో ఒక వ్యక్తిగా గుర్తించారు. బోధన్ మండలం బెల్లాల్ కు చెందిన రాజు గా అతనిని గుర్తించిన పోలీసులు బీర్కూర్ మండలం మల్లాపూర్ కు చెందిన ఏడుకొండలు అనే మరో వ్యక్తితో కలిసి ఈ దొంగతనానికి పాల్పడినట్లు నిర్ధారించారు. హుండీలో ఉన్న 62 వేల రూపాయలను రాజు, ఏడుకొండలు చెరిసగం పంచుకోగా రాజు వద్ద నుండి 21,660 రూపాయల నగదును,ఓ



స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. త్వరలోనే పరారీలో ఉన్న ఏడుకొండలు అనే వ్యక్తిని పట్టుకుంటామని ఏసిపి తెలిపారు. ఈ కేసులో దొంగలను పట్టుకునేందుకు చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై శ్రీనివాస్,, హెడ్ కానిస్టేబుల్ బస్వంత్ రావును, కానిస్టేబుల్ యాదగిరిని ఎసిపి ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని అన్నారు. అనుకోకుండా ఏవైనా నేరాలు జరిగితే సీసీ కెమెరాల ఆధారంగా వెంటనే వాటిని ఛేదించే ఆస్కారం ఉంటుందని చెప్పారు. ఈ ప్రెస్ మీట్ లో కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్, హెడ్ కానిస్టేబుల్ బస్వంత్ రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభతో పులకించిన దేవాలయం





### ప్రతిరోజు సూర్య నమస్కారం చేయండి.. అంతా శుభం జరుగుతుంది..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ప్రజల ఆరాధ్య దైవాలు, మహిమాన్విత శక్తి స్వరూపులైన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం “శ్రీ మహాశక్తి దేవాలయం”. అఖండ భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక శోభతో ఈ దేవాలయ షోడశ (16వ) వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వైభవంగా పూజా కార్యక్రమాలు, అభిషేకాలు జరిగాయి. ఉదయం 4:30 గంటలకు జగద్గురువుల కరకమలాల ద్వారా శ్రీ లక్ష్మి గణపతి స్వామి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు, అనంతనాగేంద్ర స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 8:00 గంటలకు స్వస్తిపుణ్యాహవాచనం, గణపతి పూజ, అఖండ దీపారాధన, సర్వతోభద్ర మండల పూజలను భక్తిశ్రద్ధలతో జరిపారు. లోక కళ్యాణార్థం లక్ష్మీగణపతి హోమం, రుద్ర సహిత చండీ హోమాలను వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించి, పూర్ణాహుతితో కార్యక్రమాన్ని సంపన్నం చేశారు. ఈ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా భక్తులకు జగద్గురువుల దివ్యోపదేశం చేశారు. శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ఆ సందర్భంగా విద్యారణ భారతీయ స్వామి మాట్లాడుతూ “దేవాలయం అంటే కేవలం కోరికలు తీర్చుకునే కేంద్రం కాదు; అది ఒక గొప్ప ఆధ్యాత్మిక స్ఫూర్తి కేంద్రం. ఇక్కడ లభించే ప్రశాంతతను మనం అనుభవంలోకి తెచ్చుకోవాలన్నారు. దైనందిన అలవాట్లలో మార్పు చేసుకోవాలన్నారు. “మనుషులు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండటానికి ప్రతిరోజూ సూర్య నమస్కారాలు ఆచరించాలని, దీనివల్ల మనకు అపారమైన శక్తి లభించడమే కాకుండా, అంతా శుభం జరుగుతుందన్నారు. “సమాజంలో మనం విడిపోతే పడిపోతాం.. అదే కలిసి ఉంటే బలంగా ఉంటాం. ఐక్యమత్యమే మహా బలం, ఇదే ధర్మ మార్గం” అన్నారు. మహిళలకు కూడా పై నినాదం వర్తిస్తుందన్నారు. ఎందుకంటే మహిళలు తమ వెంట్రుకలను గట్టిగా అల్లుకొని ముడి వేసుకుంటే వెంట్రుకలు బలంగా ఉంటాయని, లేదు ఫ్యాషన్ కోసం విరబోసుకునే విధంగా చేస్తే జుట్టు రాలిపోయి బలహీన పడతారని స్వామీజీ సందర్భంగా అన్నారు. తలకు నూనెకి పెట్టుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నడవాలన్నా, వాహనాలు నడవాలన్నా ఆయిల్ ప్రాముఖ్యత ఎంత ఉందో, మనిషికి తలపై ఆయిల్ పెట్టుకోవడం కూడా అంతే ముఖ్యమైందన్నారు. తలలో ఉండే మెదడు సరిగా పనిచేయాలన్న నూనె రాయడం తప్పనిసరి అన్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో అశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# కవిత పై విరుచుకుపడ్డ జనసేన నాయకులు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ కందుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత నోరు అదుపులో పెట్టుకోవాలని పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని జనసేన పార్టీకి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక అనుక్షణం ప్రతిక్షణం పవన్ కళ్యాణ్ జపం చేస్తున్నారు. కల్వకుంట్ల కవిత టిఆర్ఎస్ పార్టీ నుండి గెంటేస్తే మళ్లీ ఒక కొత్త దుకాణం పెట్టుకొని పబ్బం గడుపుతున్నారు అసలు మీరు పార్టీ పెట్టడానికి ఉద్దేశం ఏంటో తెలంగాణ ప్రజలకి తెలియజేయాలి లిక్కర్ స్కామ్ చేసిన మీరు తెలంగాణ ప్రజల్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారు. ఇది తెలంగాణ ప్రజలు మర్చిపోతారేమో అని అనుకుంటున్నారు ఇకనైనా మేలుకొని ప్రజల సమస్యలపై పోరాటం చేస్తే బాగుంటుందని మరోసారి పవన్ కళ్యాణ్ పై వాక్యాలు చేస్తే కల్వకుంట్ల కవితతో పాటు టిఆర్ఎస్ పార్టీ నీ బొంద పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు కాసరాజు పటేల్, పొన్నాల తిరుపతి, వీళ్ళ శ్రీనివాసరావు. రాజ్ కుమార్, హరీష్, వేణుగోపాల్, మహేష్, కుమార్, గుండా శకుంతల, కుంట సుజాత, పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం

### పేంటల మార్పిడి, కంపోస్టు ఎరువుల వినియోగంపై అధికారుల సూచనలు

**తాండర్;నీలగిరి వార్త:**

తాండూర్ మండలంలోని గోపాల్‌నగర్ గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ సాగు విధానాలపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈంచుకలాగే పప్పుధాన్యాలు, కూరగాయలు, పండ్ల పంటలు, ఆయిల్ పామ్ ఆధారిత య పద్ధతులను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు.అనంతరం రైతులు అడిగిన పలు సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చి, సేంద్రియ సాగులో అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి అర్చన, వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్, కృషి సఖి మమత, గ్రామ సర్పంచ్ నర్సయ్యతో పాటు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాచారెడ్డిలో నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన, కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మహమ్మద్ ఇలియాస్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ గంగాదేవి సహిత రాజరాజేశ్వర గణపతి నందీశ్వర నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మరియు కళ్యాణ మహోత్సవం కార్యక్రమం శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయనతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు మరియు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మహమ్మద్ ఇలియాస్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున హాజరై దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ,ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో శాంతి, అభివృద్ధి నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, దాతలు అందరూ సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు.గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని అన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు చేపట్టిన ఏర్పాట్లను యన అభినందించారు. కార్యక్రమంలో నౌసిలాల్ నాయక్. గూడెం శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, భాస్కర్ భాస్కర్ గౌడ్, సంతోష్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్, రాజిరెడ్డి,రమేష్, ఐరేని సందీప్ కుమార్, భీమ్ రెడ్డి, పండ్లరాజు, ఇప్ప శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, రామ్మోహన్, లడ్డు, అజ్మత్, అలీ ఖాన్ , బన్సీలాల్, సత్యం, పూల రాజు, శంకర్ నాయక్, బాల్ నర్సాగౌడ్, పిట్ల శీను, చింటూ, బద్రి, రాకేష్, గంగుల సతీష్, స్వామి, బింగి బాబు, గంగుల సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం దేవాలయ నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

## జాతీయ లోక్? అదాలత్?ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఛైర్మన్? డాక్టర్ సీహెచ్?వీ ఆర్?ఆర్? వర ప్రసాద్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త':**

జాతీయ లోక్? అదాలత్?ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఛైర్మన్? డాక్టర్ సీహెచ్?వీ ఆర్?ఆర్? వర ప్రసాద్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. కామారెడ్డి కోర్టులో లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాదాల కేసులు, బ్యాంకు రుణ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాలు తదితర కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకుంటే సమయం, ఖర్చు ఆదా అవుతాయని, ఇక్కడ ఇచ్చే అవార్డులు తుది తీర్పులుగా చెల్లుబాటు అవుతాయని తెలిపారు. ఈ నెల 20న నిర్వహించనున్న లోక్?అదాలత్? కోసం కామారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద, ఎల్లారెడ్డి కోర్టులలో మొత్తం 8 బెంచీలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రజలందరూ జాతీయ లోక్ అదాలత్?ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




# కామారెడ్డి జిల్లాలో 70 గ్రామాలలో సమగ్ర రీ-సర్వే నిర్వహణకు నోటిఫికేషన్ జారీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన భూ పరిపాలన కమిషనర్ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లోకేష్ కుమార్ శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న సమగ్ర రీ-సర్వే కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా సర్వే భూ రికార్డుల అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో భూ రికార్డుల ఆధునీకరణ, సరిహద్దుల నిర్ధారణ, రీ-సర్వే ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాలపై సమగ్రంగా చర్చించారు. జిల్లాల్లో ప్రతిపాదిత గ్రామాల రీ-సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, అభ్యంతరాలు, క్లెయిమ్‌లను నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, సర్వే లాండ్ అధికారి పాల్గొన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో నూతనంగా ప్రతిపాదించిన 70 గ్రామాలలో సమగ్ర రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ సర్వే అండ్ బౌండరీస్ చట్టం, 1923లోని సెక్షన్ 6(1) ప్రకారం 12.06.2026 తేదీన జిల్లా గెజిట్ నెం.175 ద్వారా నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో మూడు గ్రామాల చొప్పున మొత్తం 70 గ్రామాలను ఈ సమగ్ర రీ-సర్వే కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. భూ రికార్డులను ఆధునీకరించడం, సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించడం, భూ వివాదాలను తగ్గించడం మరియు భూములకు సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా నమోదు చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. నోటిఫికేషన్ ప్రతులను సంబంధిత తహసీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యాలయాలకు పంపించి, ప్రజల అవగాహన కోసం



ఆయా కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రదర్శించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రతిపాదిత రీ-సర్వే గ్రామాలకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు, క్లెయిమ్‌లు లేదా సూచనలు ఉన్నట్లయితే, నోటిఫికేషన్ ప్రచురితమైన తేదీ నుండి నిర్దేశిత గడువులోగా సంబంధిత తహసీల్దార్ కార్యాలయం లేదా జిల్లా సర్వే మరియు భూ రికార్డుల కార్యాలయం, కామారెడ్డికి లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని జిల్లా పరిపాలన సూచించింది. రీ-సర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని, సర్వే అధికారులు కోరినప్పుడు అవసరమైన సమాచారం, సంబంధిత పత్రాలు అందించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో పానీ పూరి విక్రయ దుకాణాల్లో తనిఖీలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సిరిసిల్ల, వేములవాడలో నిర్వాహకులకు అవగాహనప్రభుత్వ ఆదేశాల మేరకు, సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య శాఖ అధికారులు, ఆహార భద్రతా అధికారి సంయుక్తంగా శుక్రవారం పానీపూరి విక్రయ దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఇటీవల జిల్లాలోని తంగళ్ళపల్లి లో పానీ పూరి తిని సుమారు 30 మంది వరకు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందె. ఈ తనిఖీల సమయంలో, అపరిశుభ్రమైన పరిస్థితుల్లో తయారు చేసిన పూరీలు, పప్పు, నీరు అధికారులు గుర్తించారు. అపరిశుభ్రంగా ఉన్న వాటిని వెంటనే సిబ్బందితో తొలగింపజేశారు. ఆహార పదార్థాల తయారీ లో పాటించాల్సిన జాగ్రత్తలు, నియమాలను నియమాలపై అవగాహన కల్పించారు. పని సమయంలో తప్పనిసరిగా ఆప్రాన్లు, హెయిర్ క్యాప్స్ ధరించాలని వారికి ఆదేశాలు జారీ చేశారు. అలాగే, పానీ నమూనాలను కూడా సేకరించారు. తనిఖీలో వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖితారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖాదర్ పాషా, లోకేష్, డిప్యూటీ డీ ఎంహెచ్ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష తదితరులు ఉన్నారు.







# మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మద్యం సేవించి పట్టుబడిన 143 మంది మందు బాబులకు జరిమానాలు. వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకే నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడ్డ 143 మందు బాబులను ఈరోజు లోక్ అదాలత్ లో భాగంగా వేములవాడ కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ మేఘన జరిమానాలు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ తెలిపారు.

**విధించిన జరిమానాల వివరాలు.**

1.22 మందికి ఒక్కొక్కరికి ?4000,రూపాయల జరిమాన.
2.ఒక్కరికి ?5000 రూ. జరిమానా
3.53 మందికి ఒక్కొక్కరికి ?3000 జరిమానా.
4. 59 మందికి ఒక్కొక్కరికి 2,000/- రూపాయల జరిమాన.
5.05 గురికి ఒక్కొక్కరికి 2500-/ రూపాయల జరిమాన.
6.03 రికి ఒక్కొక్కరికి 3500/- రూపాయల జరిమాన.

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఆ్రరివ్ ఆలివ్ కార్యక్రమంలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డున పడేయొద్దని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల తమతో పాటు ఎదురుగా వచ్చే వారి కుటుంబాల్లో కూడా విషాదం నింపవద్దని హెచ్చరించారు. మద్యం సేవించి కేసుల పలు అయితే భవిష్యత్తులో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తవచ్చని హెచ్చరించారు. అలాగే ట్రాఫిక్ మరియు రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. **జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని మద్యం సేవించి**





వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## తెలంగాణ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి : విప్ ఆది శ్రీనివాస్రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు తూము మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేసి నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేవరకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో రాహుల్ గాంధీ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ శేఖర్, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు కూరగాయల కొమురయ్య, సీనియర్ నాయకురాలు పాత సత్యలక్ష్మితో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి జై కొట్టిన వేములవాడ చేనేత నూతన పాలకవర్గం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ చేరిన వేములవాడ చేనేత సహకార పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు..వేములవాడ పట్టణంలో ఇటీవల జరిగిన చేనేత పారిశ్రామిక సహకార సంఘ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ, ఉప అధ్యక్షులు తాటికొండ రాజయ్య, కార్యదర్శి పారవెల్లి రాజేశం, కోశాధికారి రాపెల్లి దేవదాసు, కార్యవర్గ సభ్యులు మూకుమ్మడిగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు...వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేనేత రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమం, వేములవాడ ప్రాంత ప్రగతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ నూతన పాలకవర్గం కాంగ్రెస్ పార్టీకి తమ పూర్తి మద్దతు ప్రకటించింది. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం, ఉపాధి అవకాశాల పెంపు, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. చేనేత రంగానికి మరింత ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు.





# యోగం సంపూర్ణ ఆరోగ్యానికి మార్గం

## జూన్ 21న తాండూర్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**తాండూర్: నీలగిరి వార్త**

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21, ఆదివారం ఉదయం 6 గంటలకు తాండూర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాశాల ప్రాంగణంలో యోగ అవగాహన, సామూహిక యోగాభ్యాస కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ సౌజన్య తెలిపారు. యోగం సంమెరుగుపరుచుకోవడంతో పాటు ఒత్తిడిని జయించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. పట్టణ ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి డాక్టర్ సౌజన్యతో పాటు వెంకటేశ్వర్లు, ప్రసాద్,శేఖర్ విజ్ఞప్తి చేశారు.